23-02-2025
ఆదివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 159 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

## మీలో అన్నను చూసుకుంటున్నాను!

■ ప్రధాని మోదీపై భూటాన్ ప్రధాని ప్రశంసల వర్షం



జయభేరి, న్యూఢిల్లీ ఫిబ్రవరి 22:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై భూటాన్ ప్రధానమంత్రి షెరింగ్ టోబ్గే ప్రశంసల వర్షం కురిపించారు. ప్రధాని మోదీ తనకు అన్నయ్య, గురువు లాంటి వారని పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ కంక్లేవ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టోబ్గే మాట్లాడుతూ.."ఇండియా, భూటాన్ మధ్య బలమైన ఆధ్యాత్మిక బంధం ఉంది. అందులో ఒకటి బోధిసత్వుల పట్ల వారికి ఉన్న ప్రగాఢ గౌరవం. ప్రధాని మోదీ నాకు పెద్దన్న లాంటి వారు, ఆయన తన తెలివితేటలు, ధైర్యసాహసాలు, కరుణతో కేవలం పదేళ్లోనే భారత్‌ను ప్రగతి పథంలో నడిపించారు.సందేహం లేకుండా నేను మీలో ఒక అన్నను చూసుకుంటున్నాను. మీరు ఎల్లప్పుడూ నా వెన్నంటి ఉంటూ నన్ను నడిపిస్తుంటారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఇండియాలో పెద్ద సంఖ్యలో ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. అలాగే భారత ఆర్థిక వ్యవస్థ కూడా ఉన్నత శిఖరాలకు చేరుకుంది. మోదీ నాయకత్వంలో భారతదేశం వికసిత్ భారత్‌గా మారుతోంది. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్ వంటివి ఇండియాకు మోదీ ఇచ్చిన బహుమతులు. నాయకత్వం అంటే బిరుదులు, పదవులు కాదు.. దార్శనికత, ధైర్యం, మార్పును ప్రేరేపించే సామర్థ్యం.నాయకత్వం అంటే పరివర్తన, సమాజాన్ని సంతోషకరమైన, సంపన్నమైన, శాంతియుతమైన భవిష్యత్తువైపు నడిపించడం. భూటాన్ దేశానికి ఇండియన్స్ నుంచి బలమైన మద్దతు, దాతృత్వం లభించింది. తమ దేశంలోని గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీ ప్రాజెక్ట్‌ను భారతీయులు సందర్శించాలి. అలాగే భూటాన్‌లో ప్రజా సేవ పరివర్తనలో తనకు ప్రధాని మోదీ వ్యక్తిగత మార్గదర్శకత్వం కావాలి" అంటూ భూటాన్ ప్రధాని టోబ్గే అన్నారు. ఆయన తన ప్రసంగాన్ని జైహింద్ అంటూ ముగించారు. టోబ్గే ప్రసంగం ముగిసిన తర్వాత ప్రధాని మోదీ, టోబ్గే ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడూత.. టోబ్గేను తన సోదరుడిగా అభివర్ణించారు.

## మళ్లీ దడ పుట్టిస్తున్న చైనా



జయభేరి, బీజింగ్, ఫిబ్రవరి 22:

చైనా రూపొదించిన రోబో డాగ్, డ్రోన్ మధ్య పోరాట వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇప్పుడు చైనా సైన్యం చేసిన విన్యాసాలు దానికి మరింత ఊతం ఇచ్చాయి. గురువారం(ఫిబ్రవరి20) చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (PLA) న్యూక్లియర్, బయోలాజికల్ అండ్ కెమికల్ డిఫెన్స్ డ్రిల్‌లో లు, రోబోటిక్ డాగ్‌లను ప్రదర్శించారు. చైనా ఇప్పుడు ఇలాంటి రోబోటిక్ కుక్కలపై దృష్టి సారించింది. రక్షణ రంగంలో ముందుకు సాగడంతో పాటు సైన్యాన్ని బలోపేతం చేసే దిశగా దీనిని ఒక పెద్ద అడుగుగా అభివర్ణిస్తున్నారు. రోబోటిక్ డాగ్‌లు శత్రువులను ఎదుర్కోవడానికి వ్యూహాన్ని మెరుగుపరుస్తాయి. సైనికుల బలిదాన ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గత సంవత్సరం కూడా, చైనా తన సైన్యంలో భాగమైన రోబోటిక్ కుక్క లక్షణాలను పరిచయం చేసింది.

...మిగతాది 2 లో

## యూట్యూబ్ ఛానల్ ముసుగులో స్పా సెంటర్ నిర్వహణ..?



జయభేరి, విజయవాడ:

విజయవాడ వెటర్నరీ కాలనీ సర్వీస్ రోడ్ లోని ఓ స్టూడియోపై పోలీసుల దాడి జరిగింది. పది మంది మహిళలు, 13 మంది విటులను అదుపులోకి తీసుకున్నారు. మహిళలంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారుగా గుర్తించారు. చలసాని ప్రసన్న భార్గవ్ యూట్యూబ్ ఛానల్ ను అడ్డం పెట్టుకుని స్పా సెంటర్ నిర్వహిస్తున్నట్లు సమాచారం.

..మిగతాది 2 లో




# కూలిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టన్నెల్ వద్ద 14వ కిలో మీటర్ వద్ద పైకప్పు కూలడంతో అందులో పనిచేస్తున్న వారు పలువురికి గాయాలయ్యాయి. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అధికారులను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్ ఎస్పీ, అగ్నిమాపక శాఖ, ఇరిగేషన్ విభాగం అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ ఆదేశించారు. సీఎం ఆదేశాలతో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, కొందరు అధికారులు ప్రత్యేక హెలికాప్టర్ లో ప్రమాదం జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతానికి బయలుదేరారు.

- ■ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో అపశ్రుతి
- ■ 3 మీటర్ల మేర పడిపోయిన టన్నెల్ పైకప్పు
- ■ తీవ్రంగా గాయపడ్డ ముగ్గురు కార్మికులు
- ■ రక్షించిన తోటి కార్మికులు ..హుటాహుటిన జెన్‌కో హాస్పిటల్‌కు తరలింపు

జయభేరి, నల్గొండ, ఫిబ్రవరి 22:

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టన్నెల్ వద్ద 14వ కిలోమీటర్ వద్ద పైకప్పు కూలడంతో అందులో పనిచేస్తున్న వారు పలువురికి గాయాలయ్యాయి. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అధికారులను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్ ఎస్పీ, అగ్నిమాపక శాఖ, ఇరిగేషన్ విభాగం అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ ఆదేశించారు. సీఎం ఆదేశాలతో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, కొందరు అధికారులు ప్రత్యేక హెలికాప్టర్ లో ప్రమాదం జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతానికి బయలుదేరారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ శ్రీశైలం ఎడమవైపు

...మిగతాది 2 లో

## రూ.3 లక్షల కోట్లతో.. బడ్జెట్



జయభేరి, విజయవాడ , ఫిబ్రవరి 22:

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 24న ప్రారంభం కానున్నాయి. 28వ తేదీన ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశ పెడుతున్న తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. ఏపీ అభివృద్ధిలో ఈ బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందని నేతలు చెబుతున్నారురాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నారు. ఈ నెల 28న చట్ట సభలకు బడ్జెట్‌ను సమర్పించనున్నారు. పయ్యావుల కేశవ్ శాసనసభలో బడ్జెట్ ప్రవేశపడతారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశపెట్టే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే కావడంతో.. ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఉభయ సభల సమావేశం ప్రారంభం సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు.

...మిగతాది 2 లో

## ఇండియానే ఊపేస్తున్న చావా...

...మిగతాది 2 లో



## రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తాం

- ■ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ■ రైతు బడి అగ్రి షో ను ప్రారంభించిన మంత్రి
- ■ సాగులో సాంకేతికతకు ప్రాధాన్యమిస్తున్న చంద్రబాబు
- ■ రాయలసీమకు కృష్ణా జలాల తీసుకొచ్చిన ఘనత టీడీపీదే
- ■ వ్యవసాయంలోకి యువత రావాలి. రైతు ద్రోహి జగన్, మంత్రి సవిత ఫైర్

జయభేరి, అమరావతి:

అనంతపురం రాప్తాడు వ్యవసాయంలో సాంకేతిక వినియోగంతో అధిక దిగుబడులు సాధించొచ్చునని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా సాగులో సాంకేతికకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్య మిస్తున్నారన్నారు. రాయలసీమకు కృష్ణా జలాలు తీసుకొచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రాప్తాడులో శనివారం నుంచి రెండ్రోజుల పాటు జరిగే రైతు బడిఅగ్రి షో కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, టీడీపీ నాయకుడు పరిటాల శ్రీరామ్ తో కలసి మంత్రి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ. మారుతున్న కాలనుగుణంగా వ్యవసాయంలోనూ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఒక వైపు మానవ వనరులు కొరత వేధిస్తున్న సమయంలో సాంకేతికను వినియోగించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో వ్యవసాయంలో సాంకేతికకు ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఇప్పటికే వ్యవసాయంలో డ్రోన్ల వినియోగిస్తున్నామన్నారు.

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## కూలిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్

సొరంగం వద్ద 14వ కిలోమీటర్ నుంచి 3 మీటర్ల మేర పైకప్పు కూలిపోయింది. కొందరు టన్నెల్ లో చిక్కుకుపోయారని సమాచారం. వారిని రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టారు. నేటి ఉదయం 8.30 గంటలకు ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత ఫిబ్రవరి 18న టన్నెల్ తవ్వకం పనులు ప్రారంభమయ్యాయి.త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పనులు తిరిగి ప్రారంభించింది. ఎస్ఎల్‌బీసీ ఎడమవైపు సొరంగం వద్ద 4 రోజుల కిందట మళ్లీ పనులు మొదలయ్యాయి. శనివారం ఉదయం పనులు కొనసాగుతుండగా దోమలపెంట సమీపంలో టన్నెల్ కూలిపోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అధికారులు ప్రమాదం జరిగిన టన్నెల్ వద్దకు వెళ్లి పరిశీలిస్తున్నారు.

నల్లగొండ జిల్లాకు సాగునీరు, తాగు నీరు అందించేందుకు ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దివంగత సీఎం వైఎస్సార్ హయాంలో 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పనులు చేపట్టారు. ఐదేళ్ల కాలంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం భావించింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నల్లగొండకు కృష్ణా జలాలు 30 టీఎంసీలు తరలించాలని ఈ సొరంగం పనులకు శ్రీకాం చుట్టారు. గతంలో టన్నెల్ బోరింగ్ మిషన్‌తో SLBC సొరంగం తవ్వకాలు చేపట్టగా ఏదో కారణంతో పనులు ఆగుతున్నాయి. కొన్నిసార్లు సాంకేతిక సమస్యలు, కొన్నిసార్లు వరదలతో పనులు వాయిదా పడుతూ వచ్చాయి.ఇన్ లెట్, అవుట్ లెట్ సొరంగాలు కలిపి మొత్తం 44 కిలోమీటర్లు తవ్వాల్సి ఉండగా.. 34 కిలోమీటర్ల పనులు పూర్తయయాయి. మిగిలిన 9.5 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేయాలని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2026 జూన్ వరకు పనులు పూర్తిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రాజెక్టు అంచనా ఖర్చు రూ.4,637కు పెంచగా.. ఇందులో రూ.2646 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ పనులు పూర్తయితే 200 పైగా గ్రామాలకు తాగునీరుతో పాటు 3.41 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. SLBC సొరంగంలో 14వ కిలోమీటర్ దగ్గర ప్రమాదం జరిగింది. పైకప్పు 3 మీటర్ల మేర కుంగిపోయిన ఘటనలో... కొందరు కార్మికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఇరిగేషన్ అధికారులు... ప్రమాదానికి గల కారణాలు విశ్లేషిస్తున్నారు. ప్రమాదంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఆరా తీశారు. కొన్నేళ్లుగా ఆగిపోయిన SLBC సొరంగం పనులు... తిరిగి 4 రోజుల కిందటే ప్రారంభమయ్యాయి. ఈలోపే పైకప్పు కూలిపోవడంతో... దానికి కారణాలేంటో అధికారులు తెలుసుకుంటున్నారు. అయితే ఈ ప్రమాద సమయంలో 50 మంది వరకు టన్నెల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో ఏడుగురు ఆచూకీ తెలియాల్సి ఉందని సిబ్బంది చెబుతున్నారు శ్రీశైలం నుంచి సొరంగం మార్గం ద్వారా నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలనే లక్ష్యంతో 2005లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో శ్రీశైలం సొరంగం మార్గం పనులు మొదలయ్యాయి. 16 ఏళ్లు పైనే అవుతున్నా ఇంకా ఈ పనులు పూర్తి కాలేదు. మరో 10 కిలోమీటర్లు SLBC సొరంగం పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే 30 టీయంసీల నీటిని తరలించి నల్గొండ జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 516 ఫ్లోరైట్ పీడిత గ్రామాలకు కృష్ణా జలాలను అందించేలా ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు.SLBC ప్రాజెక్టులో భాగంగా 44 కిలోమీటర్ల మేర ఇన్‌లెట్, ఔట్‌లెట్ సొరంగాలను తవ్వే పనులు కొన్నేళ్లుగా సాగుతున్నాయి. ఇప్పటికే 34 కిలోమీటర్లకు పైగా సొరంగం పనులు పూర్తికాగా.. ఇంకా 9.5 కిలోమీటర్లకు పైగా తవ్వాల్సి ఉంది. ఈ పనుల కోసం 4 వేల 600 కోట్లకుపైగా నిధులు విడుదల చేయాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం.. ఇటీవలే గ్రీన్‌ఛానెల్ కింద తొలివిడతగా 2 వేల 200 కోట్లు విడుదల చేసింది. టన్నెల్ బోరింగ్ మిషన్‌తో 4 రోజుల కిందటే పనులు తిరిగి ప్రారంభించారు. ఈలోపే ఈ ప్రమాదం జరిగింది.2005లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం.. SLBC ప్రాజెక్టు నిర్మాణానికి 2 వేల 200 కోట్లతో పరిపాలనా అనుమతులు జారీ చేసింది. 60 నెలల్లో పనులు పూర్తి చేసి నల్లగొండ జిల్లాకు 30 TMCల నీటిని తరలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ జలాల ద్వారా 3 లక్షల 41 వేల ఎకరాలకు సాగునీరు, 200 గ్రామాలకు తాగునీరు ఇవ్వాలని భావించింది. కానీ... టన్నెల్ తవ్వకం పనులు మొదలయ్యాక అనేక సాంకేతిక సమస్యలు, వరదల కారణంగా పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ఓవైపు టన్నెల్ బోరింగ్ మిషన్ పాడైపోవడం, BRS ప్రభుత్వం వచ్చాక SLBCకి నిధులు విడుదల చేయపోవడంతో... పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక... ప్రత్యేక శ్రద్ధ తీసుకుని SLBC పనులను ప్రారంభించింది.

## ప్రతి ఎకరాకూ నీరందిస్తాం

డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను 90 శాతం రాయితీపై రైతులకు అందిస్తున్నామన్నారు. వ్యవసాయ, హార్టీకల్చర్ అధికారులు సాంకేతిక వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. రాయలసీమలోని ప్రతి ఎకరాకు సాగునీరందించడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు. రాయలసీమకు కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఘనత టీడీపీదేనన్నారు. రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లోనూ సాగు, తాగునీరందిచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అసంపూర్తిగా నిలిచిపోయిన హంద్రీనీవా సుజల స్రవంతి పనులు కూడా ఇటీవలే ప్రారంభించామని గుర్తుచేశారు. 80 వేల కోట్లతో పోలవరంబనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రమంతా సస్యశ్యామలమవుతుందన్నారు. రైతు బడిఅగ్రి షో కార్యక్రమం పేరుతో వ్యవసాయంలో సాంకేతిక పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్న టీడీపీ నాయకుడు పరిటాల శ్రీరామ్ ను మంత్రి సవిత అభినందించారు. యువత వ్యవసాయంలోకి రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇందుకు పరిటాల శ్రీరామ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయశాఖాధికారులు, వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు సదస్సులో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి సవిత సందర్శించారు. డ్రోన్లు, ట్రాక్టర్లను పరిశీలించారు. అధిక దిగుబడులిచ్చే టమాటా నారును, మామిడి, ఇతర మొక్కలను తిలకించారు. కార్యక్రమంలో అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ, జగన్ పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. టీడీపీ ప్రభుత్వాల హయాంలోనూ, 201924 మధ్య కాలంలోనూ వ్యవసాయ అభివృద్ధికి తీసుకున్న చర్యలపై చర్చకు రావాలని జగన్ కు మంత్రి సవిత సవాల్ విసిరారు. రైతు ద్రోహి అని జగన్ తీవ్రంగా విమర్శించారు. జగన్ 5 ఏళ్ల పాలన రైతుతో పాటు సాగు రంగం కూడా కుదేలైందన్నారు. చంద్రబాబు ఉచితంగా జిప్సం, బోరాన్, జింక్ ఇస్తే, జగన్ వాటిని నిలిపేశాడన్నారు. పురుగుల మందులు, కలుపు మందులు, గడ్డి మందులను చంద్రబాబు రైతుకు 50 శాతం సబ్సిడీపై ఇస్తే.. జగన్ వాటిని కూడా నిలిపేశాడన్నారు. చంద్రబాబు హయాంలో మైక్రో ఇరిగేషన్ పరికరాలను 90 శాతం సబ్సిడీతో రైతులకు ఇవ్వగా. వాటిని ఇవ్వకుండా జగన్ చేతులు ఎత్తేశాడన్నారు. మిర్చి పంటపైనా జగన్ దొంగ నాటకం ఆడుతున్నాడని మండిపడ్డారు. ఎన్నికల కోడ్ ఉంటుండగా గుంటూరు మిర్చి యార్డుకు ఎలా వెళతారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నన్నాళ్లూ రైతులను, ప్రజలను పట్టించుకోని జగన్, ఇప్పుడు ఆకస్మాత్తుగా సవిత ప్రేమ కురిపిస్తూ దొంగ నాటకమాడుతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు.

## స్పా సెంటర్ నిర్వహణ..?

భార్గవ్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు,. మాచవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మాచవరం సీఐ ప్రకాష్ మాట్లాడుతూ వెటర్నరీ కాలనీలో స్టూడియో 9 పేరున స్పా ముసుగులో వ్యభిచారం జరుగుతుంది. ఉత్తర భారత దేశమైన హిమాచల్ ప్రదేశ్ ఢిల్లీ ఉత్తరప్రదేశ్ నుంచి మహిళలను తీసుకువచ్చారు. ఆన్లైన్ ద్వారా విటులకు గ్యాలం వేస్తున్నారు. యూని సెక్స్ సెలూన్ పేరుతో క్రాస్ మసాజ్ లకు నిర్వహిస్తున్నారు. స్టూడియో 9 స్పా ఓనర్ చలసాని భార్గవ్ స్పాను నిర్వహిస్తున్నారని మేనేజర్ శ్యామ్ స్టేట్మెంట్ ఇచ్చాడు. సీసీ కెమెరాలు, హై సెక్యూరిటీ లాక్ డోర్లను స్పా సెంటర్ కు ఏర్పాటు చేసి పోలీసుల రాకను ముందుగానే గమనిస్తున్నారు. గతంలో అనేకసార్లు వీరిని హెచ్చరించాం. విజయవాడ నగరంలో స్పా పేరుతో క్రాస్ మసాజులు చేసేవారిపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ఒక యూట్యూబ్ ఛానల్ కు కూడా చలసాని భార్గవ్ నిర్వహిస్తున్నట్లుగా సమాచారం ఉంది.. యూట్యూబ్ ఛానల్ ఉద్యోగులు ఎవరిని మేము అదుపులోకి తీసుకోలేదు విచారణ చేయలేదు. చలసాని ప్రసన్న భార్గవ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు త్వరలోనే అతనిని పట్టుకుంటామని అన్నారు.

# ఇండియానే ఊపేస్తున్న ఛావా

**ఒక్క సినిమా.. ఇప్పుడు ఇండియాని కదిలిస్తోంది. ఒక్కడి చరిత్ర.. మరాఠాలందరినీ భావోద్వేగానికి గురిచేస్తోంది. మరాఠా రాజు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితకథతో తెరకెక్కిన ఛావా.. సినీ ప్రియుల్నే కాదు భారతీయులందరినీ కదిలిస్తోంది. తెరపై శంభాజీని చూసి.. ప్రతి ఒక్కరూ ఏడ్చేస్తున్నారు.**




శంభాజీ వీరత్వాన్ని తలచుకొని.. భావోద్వేగానికి గురవుతున్నారు. కానీ.. బొమ్మ పడ్డాక లెక్క మారిపోయిందఛావా.. ఇండియాలో లేటెస్ట్ సెన్సేషన్! అంతకుమించి.. సినీ లవర్స్‌కి, ముఖ్యంగా మరాఠాలందరికీ గట్టిగా కనెక్ట్ అయిన ఎమోషన్. కొన్ని కొన్ని సార్లు.. కొన్ని సినిమాలు ఎలాంటి అంచనాల్లేకుండానే రిలీజ్ అయిపోతుంటాయ్. థియేటర్లో బొమ్మ పడ్డాకే.. దాని వెయిట్ ఏంటో తెలుస్తుంది. ఇప్పుడు టాకీస్‌లో నడుస్తున్న ఛావా కూడా అలాంటిదే! మూవీ టాక్.. ముందు టాకీస్ దాటింది. తర్వాత స్టేట్ బోర్డర్స్ దాటింది. సోషల్ మీడియాలో అయితే.. ఇంటర్నెట్ బారియర్స్‌ని బద్దలుకొట్టి.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రని అందరికీ తెలిసేలా చేస్తోంది.ఛావా సినిమాని.. ఎవరూ ఓ సినిమాలా చూడట్లేదు. చూసిన ప్రతి ఒక్కరూ.. సినిమాతో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. ఛత్రపతి శివాజీ వీరత్వాన్ని, ఆయన వారసుడి పరాక్రమాన్ని తెరపై చూస్తూ.. మళ్లీ చరిత్రను గుర్తు చేసుకుంటున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ని.. మరాఠాలు తమ ఆత్మగౌరవానికి ప్రతీకగా చూస్తున్నారు. ఆ రోజుల్లో.. మొఘలులతో జరిగిన పోరాటం, మరాఠాల వీరత్వం, శంభాజీ పరాక్రమం, ఆయన అనుభవించిన నరకం, చేసిన త్యాగం.. ఇలా ప్రతి ఎలిమెంట్‌తో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌లో కూర్చున్నచోటే నిలబడి.. నివాళులర్పిస్తున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. మరాఠా గడ్డపై పుట్టినోళ్లంతా.. ఇప్పుడు ఛావా సినిమాని ఓ పండగలా సెలబ్రేట్ చేసుకుంటున్నారు.నిజానికి.. దేవుడి సినిమాలు, దేశభక్తికి సంబంధించిన సినిమాలు రిలీజైనప్పుడు.. ఇలాంటి సీన్లు థియేటర్లలో కనిపిస్తూ ఉంటాయ్. తెలుగులో అన్నమయ్య, శ్రీరామదాసులాంటి సినిమాలు వచ్చినప్పుడు.. అంతా థియేటర్లకు క్యూ కట్టారు. దేవుళ్లకు, సినిమా పోస్టర్లకు పూజలు చేశారు.

ఆ మధ్య వచ్చిన.. ఉరి సినిమాకు కూడా ఇలాంటి రెస్పాన్సే కనిపించింది. హౌ ఈజ్ ద జోష్ అనే స్లోగన్.. ఇండియా మొత్తం రీసౌండ్‌లో వినిపించింది. కానీ.. ఓ పీరియాడికల్ డ్రామాకు.. జనం నుంచి ఇంత స్పందన, ఈ రకమైన ఎమోషనల్ రియాక్షన్ వస్తుందని ఎవరూ ఊహించలేదు. కానీ.. ఇప్పుడదే జరుగుతోంది. చరిత్ర సృష్టించి.. చరిత్రలో గొప్పగా నిలిచిపోయిన ఛత్రపతి శంభాజీ మహారాజ్ గురించి.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది.సినిమా.. చాలా మందికి ఎమోషనల్‌గా కనెక్ట్ అయింది. మూవీ టాక్ విన్నాక.. థియేటర్లలో ఆడియెన్స్ ఎమోషనల్ రియాక్షన్స్ చూశాక.. అంతా తీరిక చేసుకొని మరీ.. సినిమాకు వెళ్తున్నారు. కనెక్ట్ అవుతున్నారు. అక్కడే ఏడ్చేస్తున్నారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రని తెరపై చూస్తూ.. పండగ చేసుకుంటున్నారు.ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ నటన చూశాక.. ప్రతి ఒక్కరూ ఆ పాత్రతో కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకులు.. క్లైమాక్స్‌లో భావోద్వేగానికి గురవుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శంభాజీ పాత్రలో విక్కీ కౌశల్ యాక్టింగ్ చూసివాళ్లంతా.. శభాష్ అంటున్నారు. ఊహించని విధంగా బ్లాక్ బస్టర్ అయిన ఈ సినిమాని.. అభిమానులు, మరాఠా ప్రజలు సెలబ్రేట్ చేసుకుంటున్న తీరు అందరినీ ఆకర్షిస్తోంది. సినిమా పూర్తవగానే.. ఏకంగా గుర్రంపై శంభాజీ వేషధారణలో సినిమా హాల్లోకి వచ్చేశాడు ఓ అభిమాని. ఇది చూసిన వారంతా.. జై శంభాజీ మహారాజ్ అంటూ నినాదాలు చేయడం వైరల్‌గా మారింది.చిన్నా, పెద్దా అనే తేడా లేదు. ఛావాను ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా చూసి చిన్నారులు చేస్తున్న నినాదాలు అందరినీ భావోద్వేగానికి గురిచేస్తున్నాయి.

శంభాజీ మహారాజ్‌కు జై, జై భవానీ.. నినాదాలతో థియేటర్లు దద్దరిల్లిపోతున్నాయి. ఇలాంటి వీడియోలు షేర్ చేస్తూ.. ఇది తాము సొంతం చేసుకున్న నిజమైన గౌరవం అంటూ ఛావా మూవీ టీమ్ చెబుతోంది. సినిమా చూసిన చాలా మంది.. థియేటర్ల నుంచి కన్నీళ్లతో బయటకొస్తున్నారు. ఛత్రపతి శివాజీ వారసుడి పరాక్రమాన్ని, వీరత్వాన్ని గుర్తుచేసుకుంటున్నారు. దక్కన్ కా శివ! మరాఠాల ఛత్రపతి.. శివాజీ మహారాజ్! కాలగమనంలో.. సింహం పడిపోయి ఉండొచ్చు. కానీ.. అప్పటికి సింహం పిల్ల బతికే ఉంది. అతడే.. ఛత్రపతి శంభాజీ మహారాజ్. మరాఠాల.. ఛావా! ఛత్రపతి శివాజీ పెద్దకొడుకుగా.. ఆయన మరణానంతరం ఆయన వారసుడిగా మరాఠా రాజ్యాన్ని పాలించాడు శంభాజీ. తండ్రికి ఏమాత్రం తగ్గకుండా.. తాను ఉన్నంత వరకు మొఘులల గుండెల్లో భయం అనే టైమ్ బాంబుని పెట్టిన మొనగాడు ఛావా! అతను.. మరాఠాల ఆత్మగౌరవమే కాదు.. హిందుత్వ అస్తిత్వం కూడా! అందుకే.. ఛావా ఇంతలా జనానికి కనెక్ట్ అయింది. లక్షల మంది సైన్యంతో మొఘులులు చేసిన దండయాత్రల్ని.. వీరోచితంగా తిప్పికొట్టాడు శంభాజీ. శంభాజీ ధాటికి తట్టుకోలేక.. ఔరంగజేబు.. 27 ఏళ్ల పాటు

**మరాఠాల ఆత్మగౌరవమే కాదు.. హిందుత్వ అస్తిత్వం కూడా! అందుకే.. ఛావా ఇంతలా జనానికి కనెక్ట్ అయింది.లక్షల మంది సైన్యంతో మొఘులులు చేసిన దండయాత్రల్ని.. వీరోచితంగా తిప్పికొట్టాడు శంభాజీ. శంభాజీ ధాటికి తట్టుకోలేక.. ఔరంగజేబు.. 27 ఏళ్ల పాటు ఉత్తర భారతంలోకి అడుగుపెట్టలేకపోయాడు. కొద్దికాలంలోనే.. శంభాజీ మెరుపు వీరుడిలా విజృంభించాడు.**

ఉత్తర భారతంలోకి అడుగుపెట్టలేకపోయాడు. కొద్దికాలంలోనే.. శంభాజీ మెరుపు వీరుడిలా విజృంభించాడు. కొంకణ్ తీరంలో బలవంతపు మత మార్పిళ్లతో హిందువుల్ని హింసిస్తున్న వాళ్లని.. తరిమికొట్టాడు. శంభాజీ పోరాటం వల్లే.. హిందూ ధర్మ రాజ్యం వేళ్లూనుకొని పటిష్టంగా నిలిచింది. అఖండ భారతమంతటికీ విస్తరించింది.శివాజీ అస్తమయం తర్వాత.. ఔరంగజేబు హిందూ ధర్మ రాజ్యాన్ని నాశనం చేసేందుకు కక్షకట్టాడు. తన సమస్త బలగాలని, యుద్ధాలను మరాఠాల మీదే కేంద్రీకరించాడు. అప్పుడు కూడా వెన్ను చూపకుండా.. శంభాజీ మహారాజ్ ధర్మపోరాటాలు కొనసాగించాడు. ఆయన చేసిన యుద్ధాల కారణంగానే.. బుందేల్‌ఖండ్, పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాల్లో.. హిందూ రాజ్యాలు మొఘులుల బారిన పడకుండా మనుగడ సాగించాయ్. అయినప్పటికీ.. మొఘల్ సైన్యాలు నాసిక్ నుంచి చొరబడి తమ సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు కుట్ర పన్నాయి.ఔరంగజేబు సేనలు ఐదేళ్ల పాటు ఎన్ని దొంగ యుద్ధాలు చేసినా.. శంభాజీ నాయకత్వంలో మరాఠా యోధులు వాటన్నింటినిటి తిప్పికొట్టారు. తండ్రి ఛత్రపతి శివాజీ మహారాజ్ నుంచి నేర్చుకున్న గెరిల్లా వ్యూహాలతో.. మొగలాయిలకు చుక్కలు చూపించారు.1689లో.. కొంకణ్ ప్రాంతంలోని సంగమేశ్వర్ దగ్గర ఓ గ్రామంలో.. శంభాజీ తన కమాండర్లతో రహస్యంగా సమావేశమయ్యారు. ఆయన బావమరిది అయిన గాణోజీ షిర్కే.. అత్యంత హేయమైన ద్రోహానికి ఒడిగట్టాడు.ఈ రహస్య సమావేశానికి సంబంధించిన సమాచారం.. కొన్నిరోజుల ముందుగానే.. మొఘలులకు అందించాడు.

వారితో చేతులు కలిపి.. పథకం ప్రకారం శంభాజీపై పెద్ద ఎత్తున దాడి చేశారు. ఈ దాడిలో.. శంభాజీ మహారాజ్‌ని, అతని సలహాదారుడు కవికలశ్‌ని బందీలుగా పట్టుకున్నారు. ఇస్లాం మతం స్వీకరిస్తే.. ప్రాణాలతో వదిలేస్తానన్నాడు ఔరంగజేబు. ఎన్ని చిత్రహింసలు పెట్టినా.. హిందువుగానే జీవిస్తాను.. హిందువుగానే మరణిస్తానన్నాడు ఛత్రపతి శంభాజీ మహారాజ్. హిందూ ధర్మం అనంతంగా ప్రవహిస్తూనే ఉంటుందని.. తాము మరణించినా సత్యం, ధర్మం జయిస్తామని నినదించి.. అమరులయ్యారు.శంభాజీ మహారాజ్ పాలనలో.. మొఘల్ దళాలు మరాఠా సామ్రాజ్యాన్ని స్వాధీనం చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశాయ్. కానీ.. బీజాపూర్, గోల్కొండ తప్ప.. ఇతర ప్రాంతాల్ని స్వాధీనం చేసుకోలేకపోయాయ్. మొఘల్ పాలకులు చివరి క్షణం దాకా.. దక్కన్‌ని స్వాధీనం చేసుకోలేకపోయారు. ఔరంగజేబు మరణం తర్వాత.. మొఘల్ సామ్రాజ్యం నిరంతరం క్షీణించింది. కానీ.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ మరణం తర్వాత కూడా.. మరాఠా సామ్రాజ్యం కొనసాగిందంటే.. మరాఠా యోధుల బలమేంటో అర్థం చేసుకోవచ్చు. మొత్తానికి.. ఛావా సినిమాతో.. శంభాజీ మహారాజ్ పరాక్రమం గురించి మళ్లీ చర్చ జరుగుతోంది. ఈ సినిమాపై.. అంతటా ప్రశంసల జల్లు కురుస్తోంది. హిందూ రాజ్య స్థాపనే లక్ష్యంగా.. తన పోరాటం సాగించిన ఛత్రపతి శివాజీ మహారాజ్.. మొఘల్ పాలకుడు ఔరంగజేబుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తే.. ఆయన వారసుడిగా.. దాదాపు తొమ్మిదేళ్ల పాటు అదే పోరాటాన్ని కొనసాగించి.. హిందూ ధర్మ రక్షణకు తన జీవితాన్ని అర్పించాడు ఛత్రపతి శంభాజీ మహారాజ్. అందుకే.. ఛావా సినిమాకు ఇండియా ఇంతలా కనెక్ట్ అయింది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ గొప్పతనాన్ని..గుండెలకు హత్తుకుంటోంది.

## మళ్లీ దడ పుట్టిస్తున్న చైనా

అవి ఎలా పనిచేస్తాయో తెలుసా, చైనీయులకు ఎన్ని రకాల రోబోటిక్ కుక్కలు ఉన్నాయి, చైనా, కంబోడియా మధ్య ఉమ్మడి సైనిక విన్యాసాల వీడియో విడుదలైంది. రోబో డాగ్ సామర్థ్యాలను వీడియోలో చూపించారు. సరళంగా చెప్పాలంటే, శత్రువుల ఇళ్లలోకి ప్రవేశించి వారిపై దాడి చేయగల సైనికులకు ప్రత్యామ్నాయంగా రోబోట్ కుక్కలను తయారు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నష్టం జరిగితే తక్కువగా ఉంటుంది. చైనా ఇప్పుడు టెక్నాలజీ సహాయంతో తన సైన్యాన్ని బలోపేతం చేసుకుంటోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మానవరహిత వైమానిక వాహనాలు, రోబోట్ కుక్కలు దీనికి ఉదాహరణలు.చైనా రోబో కుక్కలు నడవగలవు. పరుగెత్తవచ్చు. దూకవచ్చు, అడుగడుగునా అడుగులు వేయవచ్చు. అవసరమైనప్పుడు దూకవచ్చు కూడా. అవి అస్సాల్ట్ రైఫిళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తారు. చైనా సైన్యంలో రెండు రకాల రోబో కుక్కలు ఉన్నాయి. మొదటి కుక్క మరింత శక్తివంతమైనది. దీనికి అస్సాల్ట్ రైఫిల్ అమర్చారు. 50 కిలోల బరువున్న ఈ కుక్క తన లక్ష్యాన్ని ట్రాక్ చేస్తున్నప్పుడు తన దిశను కూడా మార్చుకుంటుంది.

దాని లక్ష్యం దాని స్థానాన్ని మారుస్తుందని అనుకుందాం. అప్పుడు అది తన స్థానాన్ని మార్చుకుంటూనే తన లక్ష్యాన్ని గురి చూస్తుంది. రెండవ రోబో కుక్క బరువు 15 కిలోలు. దీనిని శత్రువుపై నిఘా పెట్టడానికి, కొన్ని నిర్దిష్ట విషయాలను గుర్తించడానికి ఉపయోగించవచ్చు.ఈ రోబోటిక్ కుక్కలను చైనీస్ స్టార్టప్ కంపెనీ యూనిట్రీ రోబోటిక్స్ అభివృద్ధి చేసిందని అనేక మీడియా నివేదికలలో పేర్కొన్నారు. అయితే, ఆ కంపెనీ దానిని చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి సరఫరా చేయడానికి నిరాకరించింది. ఈ రోబోటిక్ కుక్కలను ఎక్కడి నుండి తీసుకువస్తున్నారో చైనా సైన్యం కూడా స్పష్టం చేయలేదు.గత సంవత్సరం గోల్డెన్ డ్రాగన్ 2024 వ్యాయామంలో కూడా వీటిని ప్రదర్శించారు. ఈ సైనిక విన్యాసాలను చైనా, కంబోడియా సంయుక్తంగా 2024 మే 16 నుండి 30 వరకు నిర్వహించాయి. ఈ శిక్షణలో, చైనా సైన్యం తన బలాన్ని ప్రదర్శించింది. భూమిపై, ఆకాశంలో తన ఆధునిక ఆయుధాలను మోహరించింది. ఇప్పుడు మరోసారి చైనా రోబోటిక్ కుక్క వార్తల్లో నిలిచింది. గత నెలలో వైరల్ అయిన ఒక వీడియోలో, కుక్క డ్రోన్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తున్నట్లు కనిపించింది. ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

## రూ.3 లక్షల కోట్లతో.. బడ్జెట్

ఈనెల 25న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉండనుంది.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోలో చెప్పిన పథకాల అమలు కోసం ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించనున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం వనరుల సమీకరణపై ఆర్థిక శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులతో రెండు మూడుసార్లు సమావేశమయ్యారు.చంద్రబాబుతో సమావేశం తర్వాత.. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.. అన్ని శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించారు. ఆయా శాఖల ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఆయా శాఖల కార్యదర్శులు ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు సమర్పించారు. ముఖ్యంగా జలవనరుల శాఖ, సాంఘీక సంక్షేమ శాఖ, విద్య, వైద్య శాఖలకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇటు కేంద్ర ప్రాయోజిత పథకాలను ఎక్కువగా వినియోగించుకునేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. అటు కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు రాబట్టేలా ప్లాన్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ.. నిధులు సమీకరించుకోవాలి ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.

ముఖ్యంగా విద్య, వైద్య శాఖ ద్వారా కేంద్రం నుంచి ఎక్కువ నిధులు పొందవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను.. కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నూతన ఇసుక విధానాన్ని అమలు చేసింది. దీంతో ఆదాయం తగ్గింది. పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తోంది. ఇది కొంతమేర ఊరటనిస్తోంది. అయితే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక సాయం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని కోరుతున్నారు.గత ప్రభుత్వం భవిష్యత్తు ఆదాయాలను కూడా తాకట్టు పెట్టిందని.. ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని కూటమి నేతలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నారు. 202425 ఆర్థిక సంవత్సరానికి రూ.2.94 లక్షల కోట్లతో నవంబర్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు రూ.3 లక్షల కోట్లు దాటే అవకాశం ఉందని తెలుస్తోంది.

సరే.. ఇవన్నీ పక్కనపెడితే బడ్జెట్ పై ఇప్పటికే అధికారులు కసరత్తులు చేశారు. ప్రాధాన్యత రంగాలకు కేటాయింపులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అధికారులతో సమావేశమై ఏ ఏ శాఖలకు నిధులు కేటాయింపులు జరపాలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 25 సంవత్సరానికి 2.95 లక్షల కోట్లతో బడ్జెట్ అంచనాలను రూపొందించి గత శాసనసభలో ప్రవేశపెట్టింది. ఇందులో రెవెన్యూ వ్యయంగా 2,35,916 కోట్లు, మూలధన వ్యయంగా 32,712 కోట్ల రూపాయలుగా చూపించింది. ప్రభుత్వం మారింది.

ఇప్పుడు ఈ ప్రభుత్వం మూడు లక్షల కోట్లకు పైగానే బడ్జెట్ ను శాసనసభలో ప్రవేశపెట్టే అవకాశముంది... అయితే గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలకు నిధుల కేటాయింపుపైనే ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వరసగా మూడు నెలలకు మూడు హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. మార్చి నెలలో మహిళలకు బస్సు ప్రయాణం, ఏప్రిల్ నెలలో రైతులకు అన్నదాత సుఖీభవ, మే నెలలో తల్లికి వందనం కార్యక్రమాలను అమలు చేయాలని ఇప్పటికే చంద్రబాబు నిర్ణయించారు. ఈ మూడు పథకాలకు సంబంధించి దాదాపు పదిహేను నుంచి ఇరవై వేల కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. అయితే ఈ పథకాలకు సంబంధించి ఇంత వరకూ విధివిధానాలను ఖరారు చేయకపోవడంతో పాటు నిధులు ఎంత కేటాయిస్తారన్న దానిపై కూడా చర్చ జరుగుతుంది. మరొక వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రీమ్ ప్రాజెక్ట్స్ అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించాలి. కేవలం పోలవరానికి మాత్రమే కాకుండా బనకచర్లకు కూడా నిధులు కేటాయించాల్సి ఉంటుంది. బనకచర్ల ను చంద్రబాబు గేమ్ ఛేంజర్ గా అభివర్ణిస్తుండటంతో దానికి నిధులు కేటాయించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. మరొక వైపు సంక్షేమ పథకాలకు కూడా పెద్దయెత్తున నిధులు కేటాయించాల్సి ఉంటుంది. బడ్జెట్ లో కేటాయింపులను బట్టే అవి అమలవుతాయా? లేదా? అన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశముంది. అందుకే మార్చి 3వ తేదీన ప్రవేశ పెట్టే బడ్జెట్ కోసం రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి కూటమి ప్రభుత్వం ఏంచేస్తుందన్నది చూడాలి.

# ఎమ్మెల్సీ గా సుందర్ రాజ్ ను భారీ మెజారిటీ తో గెలిపించండి

■ నాగరాజు, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

**జయభేరి, హన్మకొండ, ఫిబ్రవరి 22:**



వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సుందర్ రాజ్ యాదవ్ అన్నని భారీ మెజార్టీతో గెలిపించాలి అని ఆరెగంటి నాగరాజు గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగరాజు గౌడ్ మాట్లాడుతూ బీసీ ముద్దుబిడ్డ అయినటువంటి సుందర్ రాజ్ యాదవ్ అన్న వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందని ఆయన ఇంటలెక్చువల్స్ ఫోరం ద్వారా బీసీ వాదాన్ని భుజస్కందాలపైన వేసుకొని ఎన్నో సంవత్సరాలుగా బీసీలను ఒక్క తాటిపైకి తీసుకురావడం కోసం బీసీల్లో చైతన్యం తీసుకురావడం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, ముచ్చర్ల గ్రామానికి చెందినటువంటి వ్యక్తి అని ఆయనకు బీసీ ఉపాధ్యాయులు అందరూ కూడా అండగా నిలిచి చీమలదండు వలే పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చినటువంటి ఓటు హక్కును ఆయుధంగా చేసుకొని సీక్రెట్ ఓటింగ్ విధానం ద్వారా తెరచాటుకు వెళ్లి మీరు వేసే ఓటు వేయాల్సి ఉంటుంది కాబట్టి మీరు వేసే ఓటు పైనే ఈ రాష్ట్ర భవిష్యత్తు బీసీ సమాజాన్ని బీసీల ఆత్మ గౌరవాన్ని నిలబెడుతుందని సుందర్రాజు యాదవ గెలిస్తే బీసీ లందరూ కూడా గెలిచినట్టే అని అన్నారు. ఈఎన్నిక రేపు జరగబోయేటటువంటి ఎన్నికలకు మార్గం అవుతుందని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పైన సవతి తల్లి ప్రేమను కనపరచడం తప్ప కన్నతల్లి ప్రేమను కనపరచడం లేదని ఈ తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ మాటకు విలువ లేదని సామాజిక న్యాయాన్ని బొంద పెట్టారని మండిపడ్డారు. బీసీ ఉద్యోగులు మేల్కొని సుందర్ రాజ్ యాదవ్ కి 27 తారీఖు రోజు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం పక్షాన కోరారు ఎన్నికల్లో బీసీల దమ్మును సత్తాను నిరూపించాలని అన్నారు. పాఠాలు బోధించాల్సినటువంటి ఉపాధ్యాయులు ఈ ప్రభుత్వానికి మరొక పాఠం బోధించాల్సినటువంటి అవసరం ఉందన్నారు. బీసీలను చిన్న చూపు చూస్తూ బీసీలకు రావాల్సినటువంటి వాటాను బీసీ ప్రజలకు దక్కకుండా చేస్తున్న ఈ ప్రభుత్వం పైన బీసీల దమ్మెందో ధైర్యం ఏందో మీరు వేసే ఓటు పైనే ఆధారపడి ఉందని ఓటుని 1000 రూపాయలకు బీరు సీసాలకు మందుపొట్లాలకు అమ్ముకో వద్దని ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని కోరారు. మీరు వేసే ఓటు పైనే తెలంగాణ సమాజమంతా కూడా ఎదురుచూస్తా ఉందన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రోజువారిగా బీసీ వాదం బలపడుతుందని బీసీలలో చైతన్యం వచ్చిందని అన్ని వర్గాల ప్రజలు అనుకుంటున్నారు. దానిని నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుమన్ రాజ్, ఉపాధ్యక్షులు అజయ్ సింగ్, రత్నం, సాయికుమార్, మురళి సోషల్ మీడియా ఇంచార్జ్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన జిల్లా అధ్యక్షుడికి సన్మానం

■ సన్మానం చేస్తున్న నాగు ముదిరాజ్

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 22 :**

బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బైరి శంకర్ ముదిరాజ్ ను గజ్వేల్ ముదిరాజ్, భాజపా నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులుగా ఒక బీసీ సామాజిక వర్గానికి అవకాశం కల్పించినందుకు రాష్ట్ర పార్టీకి మరియు పార్టీ పెద్దలు ఎంపీ రఘునందన్ రావు కు మరియు పార్టీ ముఖ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అనగారిన వర్గాలను అక్కున చేర్చుకునే పార్టీ ఏదైనా ఉందంటే ఈ దేశంలో బిజెపి పార్టీ ఒకటే అని కొనియాడారు. ఈ నిర్ణయంతో సిద్దిపేట జిల్లాలో పార్టీ ఇంకింత బలపడుతుందని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో జిల్లా స్థాయిలో స్థానిక సంస్థలను కైవసం చేసుకుంటామని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల నాగు ముదిరాజ్, మరకంటి ఏగొండ ముదిరాజ్, కాశమైన నవీన్ ముదిరాజ్ తుప్పటి నరేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన అంజిరెడ్డి



**జయభేరి, గజ్వేల్(ములుగు), ఫిబ్రవరి 22 :**

మండల కేంద్రంలో ఉప్పరి నర్సింలు కొద్ది రోజుల నుండి ఆరోగ్యం బాగోలేక చనిపోయారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 10.000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మహాదేవుని శ్రీనివాస్ గౌడ్, ములుగు మాజీ ఎంపీటీసీ లింగ హరిబాబు ముదిరాజు, గజ్వేల్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నాగేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు తిగుళ్ల కనకయ్య తదితరులు ఉన్నారు.



## శామీర్ పేట్ కట్ట మైసమ్మ ఆలయ నూతన కమిటీ ఏర్పాటు

■ ఆలయ కమిటీ నూతన అధ్యక్షునిగా మ్యాకల మహేందర్ యాదవ్

■ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన కమిటీ సభ్యుల వెల్లడి

**జయభేరి, ఫిబ్రవరి 22:**

శామీర్ పేట కట్ట మైసమ్మ ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గా మ్యాకల మహేందర్ యాదవ్, వైస్ చైర్మన్ లుగా వల్లపు ఎల్లం, ఇర్రి వెంకట్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా కోశాధికారిగా బోయినీ రాజు, ప్రధాన కార్యదర్శి గా బత్తిని రాంచందర్ గౌడ్, లు ఎన్నికవగా ఆలయ కమిటీ సభ్యులుగా దొంతరబోయిన మహేష్, నిరుడి మధు, వలసమరి శేఖర్, బట్టు మచేందర్, మాదాసు శ్రీకాంత్, పడకంటి వెంకటేష్ చారి, కుమ్మరి వెంకటేష్, బాలేకర్ సాయి, గజ్వెల్లి శ్రీరాములు, బొనుగుల పరమేష్, సోగడి చిన్న రమేష్ లు ఎన్నికయ్యారు. కాగా నూతన కమిటీని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన కమిటీ తీర్మానించింది.



## పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

■ అనంతోజ్ లాస్య (భార్గవి) శ్రీనివాస్

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 22 :**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ పాఠశాలలో ఇంతకు ముందు ఆరవ తరగతి వరకు చదువుకున్న అనంతోజ్ లాస్య (భార్గవి) శ్రీనివాస్ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ తాను చదువుకున్న పాఠశాలకు ఏ విధంగానైనా సహాయం చెయ్యాలని అనుకోని జనవరి 26 నాడు పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉపాధ్యాయులకు బుక్స్, రిజిస్టర్ పెట్టుకోవడానికి క్లాస్ రూమ్ లలో ఫర్నిచర్స్ లేవని శనివారం బీరువా, 7 టేబుల్స్, ఏడు చైర్స్ అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్ మాట్లాడుతు మేము పడుతున్న మా బాధలు చూసి ముందుకొచ్చి సహకరించిన లాస్య (భార్గవి) శ్రీనివాస్ కి చిరు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మా గ్రామం మల్లన్న సాగర్ లో ముంపునకు గురికాక ముందు పాఠశాలలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు ఉండేవి అని అన్నారు. ఇప్పుడున్న పాఠశాల ఎంతో విశాలంగా నిర్మించారు కానీ సౌకర్యాలు మాత్రం మర్చిపోయారని అన్నారు. ఈ స్కూల్లో ఏడవ తరగతి వరకు ఉన్నా పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారని అన్నారు. ఇంక ఇద్దరు ఉపాధ్యాయుల్ని అందించాలని జిల్లా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ని కోరుతున్నామని తెలిపారు. ఈ స్కూల్లో చదువుకొని ఎంతోమంది విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి మంచి ప్రయోజకులు అయినారు. మీరు కూడా పాఠశాలకు తోచిన సహాయం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి, సి అర్ పి చంద్ర శేఖర్, సిరిమిళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కుల దురంహకార హత్యలు అమానుషం

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 22 :**




ప్రజాస్వామ్యం లో నేటికి కులదురంహకార హత్యలు జరగడం అమానుషమని పలువురు సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం అడ్డగుట్టలోని డాక్టర్ బి.అర్.అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం లో దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో కులదురంహకార హత్యల పై మౌనం విడుదాం.భారత రాజ్యాంగ లక్ష్యాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌదరభావాన్ని పెంపొందించాలని రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, హైకోర్టు న్యాయవాది ఎద్దు దివాకర్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘం నేత అనిల్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, పర్యావరణ కార్యకర్త రుషి అశ్వాన్ కమల్ లు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్న ఎస్సీ ఎస్టీ ల పై కుల హింస జరగడం అన్యాయమన్నారు. సూర్యపేట లో కులాంతార వివాహం చెసుకున్న దళిత యువకుడైన బంటి ని హత్య చేయడం దారుణమన్నారు. నిత్యం ఎస్సీఎస్టీ లై దాడులు జరుగయతున్న ప్రభుత్వం ఆరికట్టడం లేదన్నారు. మహనీయులైన పూలే ల సిద్దాంతం వెలుగులో కుల నిర్మూలన కొసం పోరాడాలని కోరారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ ఉద్యమం లో యువతను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమావేశం లో దాడులకు గురైన బాధితులు రాణి, దుర్గ కళ్యాణి, సరిత తదితరులు తమ నుకులం పేరుతో అవమానపరుస్తు వెధింపులకు గురి చెస్తున్న నిందితులను అరెస్టు చేయడం లేదన్నారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ నాయకులు నవిన్ ప్రవిణ్, ఉమ, శారద, చిత్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై దిగ్భ్రాంతి

■ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, దేవరకొండ :**

ఎస్ఎల్బీసీ టన్నెల్, స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14కిలోమీటర్ ఇన్లేట్ వద్ద (దోమలపెంట దగ్గర) సి పేజ్ ను పూడ్చివేసిన కాంక్రీట్ సెగ్మెంట్ స్లిప్ అవడంవల్ల జరిగిన ప్రమాదంపై బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## శ్రీ విష్ణు శివాలయంలో భక్తి గీతం పోస్టర్ ఆవిష్కరణ

**జయభేరి, ఫిబ్రవరి 22:**



మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని పురాతనమైన అక్కన్న మాదన్న కాలం నాటి శ్రీ విష్ణు శివాలయంలో పల్లీ ఆర్ట్స్ యుట్యూబ్ భక్తి గీతం పోస్టర్ ను ఆవిష్కరించారు. మహా శివరాత్రి సందర్భంగా కళారత్న శ్రీ బీస్నం ఈ భక్తి గీతాన్ని రచించగా, ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ హాజరై భక్తి గీతం పోస్టర్ ను విడుదల చేసారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు దైవాన్ని నమ్మినప్పుడే దైవం మనందరిని రక్షిస్తుందని అన్నారు. అంతకు ముందు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తి గీతం పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లి ఆర్ట్స్ ఎండి, ప్రొడ్యూసర్ సుజాత రెడ్డి, డైరెక్టర్ శ్రీ రాఘవ రెడ్డి, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బొద్దుల వెంకటగిరి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల నర్సింలు, జాహింగిరి, తుమ్మ సత్యనారాయణ, జనార్దన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన ఢిల్లీ ముదిరాజ్



**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 22 :**

బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన బైరి శంకర్ ముదిరాజ్ ను గజ్వేల్ బిజెపి పట్టణ కార్యదర్శి కాశమైన నవీన్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ వర్గానికి చెందిన బైరి శంకర్ ముదిరాజ్ ను ఎన్నుకోవడం పట్ల ముదిరాజులు సంతోషం వ్యక్తం చేశారని వారు తెలిపారు. అలాగే కష్టపడే వారికి బిజెపి పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని నవీన్ తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బీజేపీ పార్టీ మరింత బలోపేతం కావడానికి కార్యకర్తలు నాయకులు మరింత కృషి చేయాలని చెప్పారు. రాబోవు ఎన్నికలలో కూడా భాజపా గెలుపు లక్ష్యంగా పని చేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చినట్లు చెప్పారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

■ ఎస్ఐ శివకృష్ణ

■ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి టాలెంట్ టెస్ట్



**జయభేరి, పరకాల ఫిబ్రవరి 22:**

విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పరకాల ఎస్సై శివ కృష్ణ అన్నారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి టాలెంట్ పరీక్ష శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని శారద, లిటిల్ ఫ్లవర్, చైతన్య, ఎస్ఆర్ డిజి బాలాజీ, స్కూల్స్ లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎస్ఐ శివకృష్ణ హాజరై పరీక్ష పేపర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి తల్లి దండ్రులకు మన ఊరికి గొప్ప పేరు తీసుకురావాలన్నారు. అలాగే సమాజ సేవలో కూడా ముందుండాలన్నారు. నేటి తరం యువత విద్యార్థులు చదివే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. చేడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శారద హై స్కూల్ చైర్మన్ సత్యం, ఎస్ఆర్ డి జి ప్రిన్సిపల్ విజయ శ్రీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బచ్పన్ స్కూల్లో యాన్యువల్ డే వేడుకలు

- విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతం
- పలువురిని ఆకట్టుకున్న నృత్యప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు




**జయభేరి, దేవరకొండ :**
ఎంతోమంది విద్యార్థులను బచ్పన్ ప్లే స్కూల్, బచ్పన్ ఆక్స్ఫర్డ్ హై స్కూల్ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దింది ని మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలో బచ్పన్ స్కూల్ ఆవరణలో 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య, ప్రిన్సిపల్ బి నిచ్చల అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులు పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. పాఠశాలల్లో చదువుతున్న ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రులతోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు. చదువుతో ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారు.
విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందని, ఇది ఇక్కడితో ఆగిపోకుండా చూడాలన్నారు.ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. చిన్నారులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది దేశానికి అందించా లన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.
ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య, ప్రిన్సిపల్ బి నిచ్చల, ఇల్లెందుల శ్రవణ్ కుమార్, యచ్చ శ్రీనివాస్, అలంపల్లి మురళి, పోలా శ్రీనివాసులు, వాస వెంకటేశ్వర్లు, మోర అశోక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండ ఎంట్రన్స్ ఎగ్జామ్

**జయభేరి, దేవరకొండ :**
తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండ యందు VTGCET2025. ఐదవ, ఆరవ, ఏడవ,ఎనిమిదవ,తొమ్మిద వ తరగతుల కు ఎంట్రన్స్ ఎగ్జామ్ నిర్వహించబడుతుంది. 23 ఆదివారం సమయం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు. ఎంట్రెన్స్ ఎగ్జామ్ జరుగుతుంది. కావున విద్యార్థినీ, విద్యార్థులు 10 గంటల వరకు హాల్ టికెట్, ఆధార్ కార్డు ఒక ఫోటో తీసుకుని పరీక్షకు హాజరు కాగలరు. 11:10 నిమిషాలకు గేట్లు మూయబడును. కావున పరీక్ష రాసే విద్యార్థినీ విద్యార్థులు సమయానికి సెంటర్ కు హాజరు కాగలరని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ తెలియజేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం



**జయభేరి, దేవరకొండ :**
జూనియర్ కళాశాల లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండపట్టణ అధ్యక్షులు వస్కులసుధాకర్ బిజెపి మాజీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెజవాడ శేఖర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండాల అంజయ్య, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## హజ్రత్ అబ్బాస్ దర్గా షరిప్ ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న కేతావత్ బీల్యా నాయక్



**జయభేరి, చింతపల్లి :**
చింతపల్లి మండల పరిధిలోని PK మల్లేపల్లి గ్రామంలో ఉన్న హజ్రత్ అబ్బాస్ దర్గా షరిప్ ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్. ఈ సందర్భంగా బీల్యా నాయక్ ని కమిటీ సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. తదనంతరం బిలియ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడుతూ.. ఈ ఉర్సు కార్యక్రమానికి రాష్ట్ర నలు మూలల నుంచి భక్తులు పాల్గొంటారని.. ఈ దర్గా ఎంతో ప్రాముఖ్యత తో కుడుకున్నది అని ఆ హల్లా ఆశీస్సులు అందరి పై ఉండాలని కొరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటి చైర్మన్ కే.వి రమేష్, చాంద్ పాషా, సయ్యద్ పాష, యుసుప్ పాష, షరిప్, అబి, జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## లాదేళ్లలో ఉచిత వైద్య శిబిరం

- రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వాహన



**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 22:**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్, పాలకవర్గం మాట్లాడుతూ.. లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి 58 మందికి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా. జె. కిషన్ రావు, డా. మొహమ్మద్ తయార్ మసూద్, సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఎ.గంగాధర్, సతీష్, శ్రీకాంత్, రమేష్, పోషాలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేటీఎస్ స్కూల్ లో రెడ్ కలర్ డే వేడుకలు




**జయభేరి, దేవరకొండ :**
దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థులు రెడ్ కలర్స్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రెడ్ కలర్ దుస్తులు ధరించి పలువురిని ఆకట్టుకున్నారు.రంగుల ఆనందాన్ని జరుపుకోవడానికి ప్రతి నెలా రంగుల దినోత్సవాన్ని జరుపుకుంటామని కరస్పాండెంట్ సిమర్ల రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేసిన కాంగ్రెస్ ఖాతాలోకే

- రూపాయికే పట్టభద్రులకు ఇన్సూరెన్స్
- ప్రసన్న హరికృష్ణకు వేలకోట్ల ఆస్తులు ఎక్కడివి..?
- పట్టభద్రులారా రవీందర్ సింగ్ కు ఓటు వేసి గెలిపించడి - గుంజపడుగు హరిప్రసాద్



**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 22 :**
మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ పేర్కొన్నారు..సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండు ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు కోట్ల రూపాయలు సంపాదించారని వారు డబ్బులతో ఓటర్లను మభ్యపెడుతున్నారని వారిని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించి పట్టభద్రులు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. సర్దార్ రవీందర్ సింగ్ ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగ పట్టబద్ధుల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తాడని ఒక్క రూపాయికి పట్టభద్రులందరికీ ఇన్సూరెన్స్ చేసి వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తాడని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు పోన్నం అనీల్ గౌడ్, రారోజుల శివ కుమార్, నార్ల అశోక్, పరునంది సంపత్, గాజుల అరుణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు బయట మద్యం తాగుతున్నారా.. కటకటాల్లోకే..

- జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల స్పెషల్ డ్రైవ్
- పలు దాబాలలో ముమ్మర తనిఖీలు
- బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై కేసులు నమోదు : సీఐ వెంకట్ రెడ్డి




**జయభేరి, ఫిబ్రవరి 22:**
జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పలు వెంచర్లు, ఫాం హౌస్ లు, మరియు దాబాలలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. కాగా ఈ తనిఖీల్లో భాగంగా వెంచర్ లలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న 14 మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా రాజీవ్ రహదారి పై ఉన్న దాబాలలో తనిఖీలు చేయగా రంగీలా దాబా, రాయల్ దాబా, క్లాసిక్ దాబాలలో మద్యం అనుమతించినందుకు గాను ఆ దాబాలపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకట్ రెడ్డి వెల్లడించారు.
బహిరంగంగా మద్యం సేవించిన, అనుమతులు లేకుండా సిట్టింగ్ లు నిర్వహించినా చట్టపరమైన చర్యలు చేపడతామని సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

# ఆర్థిక నేరాలపై అవగాహన సదస్సు

**జయభేరి, దేవరకొండ :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం దేవరకొండ యందు ఈ రోజు ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ ఆధ్వర్యంలో జరిగిన జమావేశంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా కౌన్సిలర్ శ్రీమతి అంకులమ్మ హాజరైన పెన్షనదారులకు ఈ రోజుల్లో జరుగుతున్న ఆర్థిక నేరాలు, మోసాల నుండి ఏవిధముగా తప్పించుకోవాలో మార్గాలు తెలియజేసినారు మరియు బ్యాంకులనుండి ఈవిధముగా సహాయం పొందవచ్చునో తెలియజేసినారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ ఇప్పటి వరకు మాకు తెలియని బ్యాంకు సేవల గురించి, ఆర్థిక నేరాల బారిన పడకుండా ఎలా జాగ్రత్త పడాలి, జరిగినప్పుడు ఎవరికి, ఎలా కాంప్లంట్ చేయాలి అనే విషయాలపై కౌన్సిలర్స్ అవగాహన కల్పించినందులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. హాజరైన మిత్రులు తమ అనుమానాలను అడిగి సలహాలు పొందినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మహేష్, హేమ, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, ఆడిటర్ వనం బుచ్చయ్య, కార్యవర్గం సభ్యులు మునిని వీరయ్య, గుమ్మడవెల్లి కోటయ్య,జంపాల యాదగిరి, లోకేష్, కర్నాటి సత్యనారాయణ, వనం ముత్యాలు, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.




## గోవుల అక్రమ తరలింపు సదాశివపేటలో అడ్డగింత

**జయభేరి, సదాశివపేట:**
గోవధ నిషేధ చట్టం ఉన్నప్పటికీకొంతమంది అడ్డదారిలో గోవులను కబేళాలకు తరలిస్తున్నారని నూకవరపురామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమంగా తరలిస్తున్న ఆవులను సదాశివపేటలో పట్టుకోవడం జరిగిందన్నారు. లారీనంబర్:AP23Y7072 ద్వారా అక్రమంగాతరలిస్తున్న గోవుల మంద పట్టుకుని వివరణ అడగగా తాము ఆవులను కొని జహీరాబాద్ లో అమ్మడానికివెళ్తున్నామని అబద్ధాలు చెప్పడంజరిగిందన్నారు. గోవుల మంద లో 15 లేగ దూడలు, 2 పెద్దఆవులు ఉన్నాయన్నారు.వెంటనే వారి నుండి ఆవులను తీసుకొని సంగారెడ్డి లో ఉన్న గోపాల గోశాలలో చేర్పించడం జరిగిందని నూకవరపురామకృష్ణ తెలిపారు.గోగుల సంరక్షణకై 10 వేల రూ. లను రామకృష్ణ అందించి గోవుల పట్ల భక్తిని చాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇలా గోవులనుచంపుకుంటూ పోతుంటే గోవులు వాటి తరం అంతరించిపోతుందని ఆవేదనవ్యక్తంచేశాడు. హిందువులు గోవునుదైవసమానంగా భావిస్తారని ప్రతి హిందువు గోవులనుకాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.



## శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతోన్న బొమ్మరాశిపేట రామలింగేశ్వర ఆలయం

- ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ ధర్మకర్తలు, పలువురు నేతలు

**జయభేరి, ఫిబ్రవరి 22:**
శామీర్ పేట మండలం బొమ్మరాశిపేట గ్రామంలో రామలింగేశ్వర ఆలయం మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతోంది. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని శామీర్ పేట కు చెందిన పలువురు యువ నేతలు వంగ వెంకట్ రెడ్డి మరియు ఆలయ ధర్మకర్తలు శ్రీనివాస్ రామరాజు, శ్రీహర్ష రామరాజు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కలిసి ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చూడాలని సూచించారు.

## ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన మండల అధ్యక్షుడు



**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 22 :**
సిద్దిపేట జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడైన బైరి శంకర్ ముదిరాజ్ ను బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్న సందర్భంగా నూతన అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజు ను పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీలు ఏవైనా ముదిరాజులను గుర్తించి సముచితం స్థానం కల్పించాలని వారు విన్నపించారు.వర్గల్ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు శ్రీరామ్ నర్సింలు ముదిరాజు మరియు రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యులు డాక్టర్ లింగ సత్యనారాయణ ముదిరాజ్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి ముదిరాజ్, పసుల స్వామి ముదిరాజ్, మన్నె వెంకటయ్య ముదిరాజ్ కలిసి వారి నివాసంలో ఘనంగా సన్మానించారు,

## ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలిగా డాక్టర్ నంబూరి విజయశ్రీ చౌదరి

**జయభేరి, హైదరాబాద్ :**
లవ కుశుల జన్మస్థానంగా పేరొందిన కర్ణాటక కోలార్ జిల్లా లో లవకుశ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అని స్థాపించి పలు దైవిక కార్యక్రమాలు యావత్ దేశమంతటా నిర్వహిస్తున్నామని, ఈ ట్రస్ట్ రామ జన్మభూమి ట్రస్ట్ కు అనుసంధానంగా పని చేస్తుందని, ట్రస్ట్ ఫౌండర్ చంద్రశేఖర్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలంగాణ రాష్ట్రానికి ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులుగా నూతనంగా నియమితులైన డాక్టర్ నంబూరి విజయశ్రీ చౌదరి,సదానందం లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక లోని ముల్ బగల్ జిల్లా అవని అనే గ్రామం నుండి ఏప్రిల్ నాలుగవ తేదీన శ్రీ రామ శోభాయాత్ర ను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన కార్యవర్గం శ్రీరాముని, లవకుశుల పేరుతో ధర్మం గురించి ప్రతీ గ్రామంలో వివరిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# మిర్చి ట్రేడర్స్‌తో భేటీ...

జయభేరి, విజయవా[illegible] 22

మిర్చి రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్ చేశారు. కాసేపట్లో మిర్చి యార్డ్ అధికారులు, ట్రేడర్లతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు ముఖ్యమంత్రి. కేంద్ర ప్రభుత్వం నుంచి నుంచి అందే సహాయ, ఏపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలపై వివరించనున్నారు. కాగా ఈ ఏడాది 5 లక్షల ఎకరాల్లో 12 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి ఉత్పత్తైంది. అందులో 4లక్షల మెట్రిక్ టన్నుల్ని కొనుగోలు చేశారు. ఇక మిగిలిన 8 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.మరోవైపు ఇప్పటికే కేంద్ర వ్యవసాయ మంత్రి, కార్యదర్శులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. చర్చల తర్వాత మార్కెట్ ధరసాగు ఖర్చుకు మధ్య తేడాను మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం చెల్లించేందుకు కేంద్రం అంగీకరించింది. ఈ స్కీంలో సేకరించే సరుకు గరిష్ఠ పరిమితిని.. 25శాతం నుంచి 75 శాతం పెంచేందుకు ఒకే చెప్పింది. మిర్చిసాగు వ్యయాన్ని ఐకార్ నిర్ణయించిన 10వేల ధర స్థానంలో.. ఏపీ సర్కార్ ఖరారు చేసిన 11వేల 600ని పరిగణనలోకి తీసుకునేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎగుమతులకు ఉన్న అడ్డంకులను తొలగించడంపై కేంద్రం ఫోకస్ చేసింది.ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు చేసిన కీలక ప్రతిపాదనలకు స్పందించింది కేంద్ర ప్రభుత్వం. వ్యవసాయ మంత్రి చౌహాన్.. మిర్చి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి.. పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీలో మిర్చి ధరలు, మిర్చి రైతుల సమస్యపై కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్ కి విన్నవించారు. మిర్చి ధర పెంపుతో పాటు ఎగుమతుల విషయంలోనూ సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. దీంతో శుక్రవారం నాడు శివరాజ్ సింగ్ మిర్చిపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.



మార్కెట్ ఇంటర్వర్షన్ స్కీమ్ కింద మిర్చి రైతులను ఆదుకునే విషయంపై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు..
కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్. దీంతో పాటు.. కనీస మద్ధతు ధరపై కీలక నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది.ఏపీలో మిర్చి ధరల పతనంపై మాజీ సీఎం జగన్ కూటమి ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. తమ హయాంలో ఉన్న ధరలు.. ఈ ప్రభుత్వ హయాంలో ఉన్న ధరలకు తేడా వివరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మిర్చి రైతులకు తగిన న్యాయం చేయడాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. గుంటూరు మిర్చియార్డులో జగన్ రైతులను పరమార్శించిన సంగతి తెలిసిందే.
అంతే కాదు.. ఇటు సీఎం చంద్రబాబుకే కాదు అటు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి లేఖ రాశారు.మిర్చి ధరల విషయమై.. ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కి విన్నవించడంతో.. చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ దిశగా తక్షణ చర్యలు, పరిష్కార మార్గాలు కనుగొనాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షలో ఏపీ నుంచి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. మిర్చికి 11 వేల 600 రూపాయలకు పైగా ధర ఇవ్వాలని కోరినట్టు చెప్పారు రామ్మోహన్ నాయుడు.
ధరల పెరుగుదల పైనే కాదు.. మిర్చి ఎగుమతుల పైనా చర్చించామన్నారు కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు. ఎగుమతి దారులతో మాట్లాడి సరైన నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి తమకు భరోసా ఇచ్చారని అన్నారు రామ్మోహన్.ధరలు, ఎగుమతులే కాకుండా.. ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రానికి మరికొన్ని ప్రతిపాదనలు కూడా చేశారు. మార్కెట్ ఇంటర్వర్షన్ స్కీమ్ కింద.. కేంద్ర ప్రభుత్వం 25 శాతం పంట కొనుగోలు సీలింగ్ తొలిగించి. సాధ్యమైనంత ఎక్కువ పంట కొనుగోలు చేయాలని సూచించారు.
అంతే కాదు ఐసీఏఆర్ నిర్ణయించిన మిర్చి ధరలు ఏపీ రైతుల సాగు వ్యయాన్ని పరిగణలోకి తీసుకోకుండా నిర్ణయించినట్టు కనిపిస్తోంది కాబట్టి.. వాటిని సరిదిద్దాలని సూచించారు. మిర్చి కొనుగోలు వ్యయాన్ని కేంద్ర, రాష్ట్రాలు ఎలా పంచుకోవాలో తగిన ఆలోచన చేయాలని కూడా కోరారు. బాబు చేసిన ఈ ప్రతిపాదనలపై సమీక్ష చేసి.. రైతులకు మేలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.



## కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ఉప్పల్ మండలానికి చెందిన 116మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాధి మరియు ముభారాక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్, రామంతా పూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు, MRO కార్యాలయ సిబ్బంది, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డిని గెలిపించాలి

జయభేరి, సంగారెడ్డి:

ఈనెల 27వ తేదీన జరగనున్న మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కి మద్దతుగా సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశం లో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండ సురేఖ లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అంజి రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్ ఆడుతూ 14 నెలల్లో 56 వేల మందికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం కచ్చితంగా ఉద్యోగాలు భర్తీ కొనసాగుతుందన్నారు. ఆరోగ్యశాఖలో 7500 ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఎన్నికల కోడ్ అయిపోగానే మిగిలిన ఉద్యోగాలు కూడా భర్తీ చేస్తామన్నారు. కుల, మత రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీలో అవకాశం లేదన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీకి వెన్నెముక..మీరు లేనిది మేము లేమున్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్యా ప్రదాత. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి వివరించాలని మంత్రి కార్యకర్తలను కోరారు.కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారని అన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బీఆర్ఎస్, బీజేపీతో దోస్తీ కట్టింది. ఆ రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం జరిగింది. రఘునందన్ ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచిన అభివృద్ధి చేసింది ఏమి లేదు. బీజేపీకి ఎంపీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరగడంతో రఘునందన్ గెలిచారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణకి గుండు సున్నా తెచ్చారు. ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఎందుకు ఓటెయ్యాలో ఆపార్టీ నేతలు సమాధానం చెప్పాలి.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ గెలిచి సీఎం రేవంత్ రెడ్డి కి గిఫ్ట్ గా ఇవ్వాలి. తెలంగాణని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన సీఎం రేవంత్ రాష్టాన్ని సమర్ధంగా నడిపిస్తున్నారని అన్నారు.

# గెలిచిన వెంటనే ప్రభుత్వం పై యుద్దం స్టార్ట్ చేస్తాం




- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్
- నమ్మక ద్రోహానికి పోరాటానికి మధ్య జరుగుతున్న ఎన్నికలివి
- నాకు మంత్రి పదవి ముఖ్యం కాదు ప్రజలే ముఖ్యం
- అందు కోసం ఎందాకైనా తెగిస్తా రోడ్డెక్కి కొట్లాడేందుకు సిద్ధం,
- బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీకు ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్,
- ఇప్పుడు బీసీ జపం చేస్తే నమ్మి మోస పోదామా?
- బీజేపీ అంటేనే బీసీల పార్టీ

జయభేరి, కరీంనగర్ :

నేను గెలిస్తే నా వేతనమంతా స్కూల్స్ అభివృద్ధికే ఇచ్చేస్తానని ప్రకటించిన అంజిరెడ్డి, నమ్మక ద్రోహం నయవంచనకు పోరాటాలకు, ధర్మ రక్షణకు మధ్య ఎమ్మెల్సి ఎన్నికలు జరగబోతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. 6 గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నయవంచన, నమ్మక ద్రోహానికి తగిన గుణపాఠం చెప్పాలని గ్రాడ్యుయేట్, టీచర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు గెలిచిన వారం రోజుల్లోనే దీక్షలు, ఉద్యమాలతో కాంగ్రెస్ సర్కార్ పై యుద్దం ఆరంభిస్తామని ప్రకటించారు. తనకు కేంద్ర మంత్రి పదవి ముఖ్యం కానేకాదని, ప్రజలే తనకు ముఖ్యమని చెప్పారు. మంత్రిగా ఉంటూ గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన హైదరాబాద్ లో ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ, ఇయాళ బీసీ జపం చేయడం సిగ్గు చేటన్నారు.
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పచ్చీస్ ప్రభారీల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, గోపి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, వాసాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:
భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఏ అభ్యర్థిని నిలబెట్టినా గెలిపించే బాధ్యత మాదేనని నిరూపిస్తూ ఇంత పెద్ద సంఖ్యలో విచ్చేసిన కార్యకర్తలకు అభినందనలు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు రావడం తథ్యం. ప్రజలు బీజేపీకి ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ఓట్లు వేసేలా కష్టపడాలి. ఎందుకంటే ఓటు అడిగే అర్హత బీజేపీకి మాత్రమే ఉంది. బీజేపీ గెలుపును కూడా ఎవ్వరూ ఆపలేరు. అన్ని సర్వేల్లోనూ అంజిరెడ్డి ముందస్తులో ఉన్నారు. రెండో స్థానం కోసమే కాంగ్రెస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పుడు బీసీ జపం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని చూస్తే నవ్వొస్తుంది. భారతీయ జనతా పార్టీ అంటేనే బీసీల పార్టీ. ప్రధానమంత్రి బీసీ వ్యక్తి. తెలంగాణలో అధికారం లోకి వస్తే బీసీనే సీఎంను చేస్తామని గత ఎన్నికల్లో అధికారికంగా ప్రకటించినం. కానీ కాంగ్రెస్ లో సీఎం ఎవరు? బీసీ జాబితాలో ముస్లిం లను కలిపి బీసీలకు అన్యాయం చేస్తోందెవరు? బీసీలకు అన్యాయం జరిగితే నోరు మెదపనోరు బీసీ బీసీ అని జపం చేస్తుంటే మోసపోదామా? ఇతరులు ఎవరు గెలిచినా ఎన్నికల తరువాత వాళ్లంతా కాంగ్రెస్ లో చేరతారు. నిఖార్సుగా నిజాయితీగా నిలబడి మీ పక్షాన పోరాడేది బీజేపీ మాత్రమేనని గుర్తుంచుకోవాలి.
బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే లేక పోటీ నుండి తప్పుకుంది. కాంగ్రెస్ కూడా అభ్యర్థులు దొరకక బయటి వాళ్లను అరువు తెచ్చుకుంది. మాజీమంత్రి జీవన్ రెడ్డి పోటీ చేయబోనని తప్పుకోవడమే ఆ పార్టీపట్ల వ్యతిరేకతకు నిదర్శనం. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఓటుకు రూ.7 నుండి రూ.10 వేలు పంచుతున్నారు. అయినా బాధపడాల్సిన పనిలేదు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పైసలు పంచినా. 2 లక్షల 25 వేల ఓట్లకు పైగా మెజారిటీతో ప్రజలు నన్ను గెలిపించారు. మేధావులు డబ్బుకు అమ్ముడుపోయే వ్యక్తులు రారు. తగిన గుణపాఠం చెబుతారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించిన వారం రోజుల్లోనే ఉద్యోగ, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల పక్షాన దీక్షలతో ఉద్యమాలు చేసి ప్రభుత్వ మెడలు వంచుతాం ప్రభుత్వంపై యుద్ధం చేస్తాం. ఒక్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తుకు రూ.లక్ష నుండి 10 లక్షల దాకా వసూలు చేయబోతున్నరు
ప్రజా సమస్యలపై, 6 గ్యారంటీలపై బీజేపీ నిలదీస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎల్ఆర్ఎస్ పేరుతో వేల కోట్ల దోపిడీకి సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కోసం 25 లక్షల 53 వేల 786 దరఖాస్తులు వస్తే. ఒక్కో దరఖాస్తుకు తక్కువలో తక్కువ లక్ష రూపాయల నుండి 10 లక్షల రూపాయల దాకా వసూలు చేసి రూ.50 వేల కోట్ల జమ చేయాలని సిద్ధమైనరు. ఖజానాలో పైసల్లేక అప్పుల పుట్టక గతిలేక, ఎల్ఆర్ఎస్ పేరుతో భారీ దోపిడీకి స్కెచ్ వేసింది. ఇంతకుముందు ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చే ఆదాయ మంతా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకే పోయేంది. ఏ వార్డులో ఎల్ఆర్ఎస్ ద్వారా ఎంత మొత్తం వస్తుందో అందులో 30 శాతం ఆ వార్డు అభివృద్ధికే ఖర్చు చేసేవాళ్లు. మిగిలిన 70 శాతం కూడా ఆ మున్సిపాలిటీ, కార్పొరేషన్ అభివృద్ధికే ఖర్చు చేసేవాళ్లు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను ఎత్తేసింది. మొత్తం స్టేట్ ఖజానాకే జమ చేయాలని రూల్ తెచ్చి దోచుకునేందుకు సిద్ధమైంది.
ప్రజల జేబులను గుల్ల చేసేందుకు సిద్ధమైంది. గత ఎన్నికల్లో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని ప్రజలకు మాట ఇచ్చారు. ఒక్క పైసా కూడా కట్టొద్దని ఊరూరా తిరిగి ప్రచారం చేశారు. మాటకు కట్టుబడాల్సిందే. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందే. నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన నిలదీస్తుందెవరు? మీ కోసం జైలుకు పోయిందెవరు? మీ కోసం లాఠీ దెబ్బలు తిన్నదెవరు? మీ కోసం రక్తం చిందించిందెవరు? పీఆర్సీ కోసం, డీఏల కోసం, బదిలీలు, ప్రమోషన్లు, గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన కొట్లాడి కాళ్లు చేతులు విరగ్గొందెవరు బీజేపీ కార్యకర్తలు కాకుండా ఇంకెవరైనా మీ పక్షాన పోరాటాలు చేశారా? నన్ను జైలుకు పంపేందుకు హిందీ పేపర్ లీక్ చేశారని అపవాదు వేసిన సంఘటనను మర్చిపోయారా? కేంద్ర మంత్రిగా ఉంటూ గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన పోరాడిన ఎందుకంటే నాకు మంత్రి పదవి ముఖ్యం కానేకాదు. నాకు ప్రజలే ముఖ్యం వాళ్ల సమస్యల పరిష్కారమే ముఖ్యం. అందుకోసం ఎందాకైనా తెగిస్తా. రోడ్డెక్కి కొట్లాడేందుకు సిద్ధం ఎమ్మెల్సీ ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్ భారీ మెజారిటీతో గెలిచి తీరాలి అందుకోసం కార్యకర్తలంతా సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకోవాలని కోరుతున్నా.



## డ్రగ్స్ మత్తు పానీయాలపై ఉక్కుపాదం

- యువత విద్యార్థులు ఇలాంటి చెడు అలవాట్ల పట్ల దూరంగా ఉండాలి

జయభేరి, అబ్దుల్లాపూర్ మెట్ :

అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం నిర్వహించిన "డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ" కార్యక్రమంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. డ్రగ్స్ మత్తు పానీయాల వాడకంపై కఠినమైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ కి పూర్తి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. డ్రగ్స్ బారిన పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు ఒకసారి జీవితం ఆగమైతే తిరిగి రాదన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల డ్రగ్స్ గ్రామాల్లోకి పాకిందని..గత ప్రభుత్వ పెద్దలు మరి ప్రోత్సహించారని గుర్తు చేశారు. గ్రామాల్లో యువత విద్యార్థులు ఇలాంటి మాదక ద్రవ్యాలపై వ్యతిరేకంగా చేపట్టాలని,సమాజంలో ఇలాంటి అలవాట్లపై పూర్తిగా నిషేధం విధించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు యువత నాయకుల తో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం ర్యాలి నిర్వహించడం జరిగింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేస్తాం



జయభేరి, అబ్దుల్లాపూర్ మెట్ :

కల్యాణలక్ష్మి షాధిముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 6 గ్యారంటీ పథకాలు అమలుతో పాటు సంక్షేమ పథకాలు కూడా అందచేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. శనివారం మధ్యాహ్నం అబ్దుల్లాపూర్ మెట్ మండలం రెవెన్యూ పరిధిలోని 145 మంది కల్యాణలక్ష్మి...18 మంది షాధిముభారక్ లబ్ధిదారులకు సంబంధించి మొత్తం 163 మందికి 1,63,18,908/ ఒక కోటి అరవై మూడు లక్షల పద్దెనిమిది వేల తొమ్మిదివందల ఎనిమిది రూపాయల చెక్కులను పెద్ద అంబర్ పేట పరిధిలోని ఇందిరా గార్డెన్స్ లో స్థానిక MRO సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమంలో MLA శ్రీమల్ రెడ్డి రంగారెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా MLA మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని అన్నారు. త్వరలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామని అన్నారు. పింఛన్లు కూడ ఇస్తామని అన్నారు. గత BRS ప్రభుత్వం నిర్వాకం వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పులకుప్పగా తయ్యారు అయ్యిందని అన్నారు. దశల వారీగా అన్ని కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

## ఆలయ అభివృధి కి అన్ని విధాలుగా సహకరిస్తాను

- నూతన ఆలయ కమిటీని అభినందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



జయభేరి, ఇబ్రహీంపట్నం :

ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలోని శ్రీ లక్ష్మి నర్సింహ్మ స్వామి వారి ఆలయ కమిటీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే అభినందించారు. నూతన ఆలయ కమిటీ ఆలయ అభివృద్ధికి కట్టుబడాలని తెలిపారు. పోచారం లక్ష్మి నరసింహ్మ స్వామి వారి ఆలయం పురాతన చరిత్ర కలిగిన ఆలయం. ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ కమిటీ అన్ని సౌకర్యాలు కల్పించాలి. రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధి జరగాలి. ఆలయ అభివృధి కి అన్ని విధాలుగా సహకరిస్తాను. ఆలయ కమిటి ముందుగా ఆలయానికి కి ఉన్న భూమి చుట్టూ కంచెని ఏర్పాటు చేసుకోవాలి. ఆలయ భూములు అన్యాక్రతం కాకుండా కాపడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉంది. ఆలయ అభివృద్ధి కి ఒక భక్తుడి గా తనవంతుగా నిధుల మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## బస్తీ దవాఖానా ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి



జయభేరి, ఇబ్రహీంపట్నం :

ఇబ్రహీంపట్నం కేంద్రంలో, ఖానాపూర్ గ్రామంలో బస్తిదవాఖానా లను ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్తీ దవాఖానను ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పనిచేయాలని అన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయటానికే బస్తీ దవాఖానలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. బస్తీ దావఖానాలలో ప్రజలకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పేద ప్రజలకు మెరుగైన సేవలాందించాలన్నారు. ప్రజలందరూ బస్తీ దావఖనను ఊయోగించుకోవాలని అన్నారు.

# పొలిటికల్ రీఎంట్రీపై చిరంజీవి సంచలన ప్రకటన..



బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ నటించిన చిత్రం 'బ్రహ్మ ఆనందం'. ప్రియ వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్, వెన్నెల కిశోర్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా ఫిబ్రవరి 14న న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్లలో భాగంగా మంగళవారం (ఫిబ్రవరి 11) బ్రహ్మ ఆనందం ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. మెగాస్టార చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై చిత్రం పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇదే సందర్భంగా తన పొలిటికల్ రీ ఎంట్రీపై వస్తోన్న ఊహాగానాలను కొట్టిపారేశారు. 'నేను రాజకీయాల వైపు మళ్లీ వెళ్తానేమోనని పలువురు అనుకుంటున్నారు. 'పెద్ద పెద్ద వారిని కలుస్తున్నాడు. ఏంటీ? అటువైపు ఏమైనా వెళ్తాడా?' అని కొందరు సందేహపడుతున్నారు. అలాంటి డౌట్స్ పెట్టుకోవద్దు. జీవితాంతం కళామతల్లి సేవలోనే ఉంటాను. సినీరంగానికి సేవల కోసమే రాజకీయ పెద్దలను కలుస్తున్నాను. అంతకుమించి ఏమీ లేదు. రాజకీయంగా నేను అనుకున్న లక్ష్యాలు, సేవలు నెరవేర్చేందుకు నా సోదరుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉన్నారు. జీవితాంతం రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాలకు అతి దగ్గరగా ఉంటా' అని కుండబద్దలు కొట్టేశారు చిరంజీవి.



# అల్లు అర్జున్ కొత్త సినిమాపై సస్పెన్స్..

'పుష్ప 2' తో భారీ విజయాన్ని అందించిన అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాలను చాలా జాగ్రత్తగా ఎంచుకుంటున్నాడు. అల్లు అర్జున్ తన తదుపరి సినిమాను త్రివిక్రమ్ తో చేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు, అల్లు అర్జున్ మరో హిట్ దర్శకుడితో చేతులు కలపనున్నారు. ఇప్పటికే ఖాన్‌లతో కలిసి పనిచేస్తున్న దక్షిణాది స్టార్ దర్శకుడితో బన్నీ నటిస్తున్నాడు. వరుస పరాజయాల్లో ఉన్న షారుఖ్ ఖాన్ కు 'జవాన్' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన తమిళ దర్శకుడు అట్లీ ఇప్పుడు అల్లు అర్జున్ తో సినిమా చేయనున్నాడు. సల్మాన్ ఖాన్ కోసం అట్లీ ఒక సినిమా దర్శకత్వం వహించనున్నారు. ఆ సినిమా తర్వాత దర్శకుడు అట్లీ అల్లు అర్జున్ కోసం ఒక సినిమా తీస్తాడు. అట్లీ తమిళ దర్శకుడే అయినప్పటికీ, బాలీవుడ్‌లో వరుసగా సినిమాలకు దర్శకత్వం వహిస్తున్నాడు. బ్లాక్ బస్టర్ మూవీ 'జవాన్' తర్వాత, అట్లీ వరుణ్ ధావన్, కీర్తి సురేష్ జంటగా 'బేబీ' అనే చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేదు. ఆ తర్వాత సల్మాన్ ఖాన్ తో సినిమా చేస్తానని అట్లీ అన్నాడు. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం 'సికంధర్' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు.ఈ సినిమా తర్వాత అట్లీతో సినిమా షూటింగ్ ప్రారంభిస్తాడు. అల్లు అర్జున్ త్వరలో త్రివిక్రమ్ దర్శకత్వంలో కొత్త చిత్రంలో నటించనున్నాడు. ఆ సినిమా తర్వాత, ఆయన బాలీవుడ్ దిగ్గజ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వం వహించే కొత్త చిత్రంలో నటించనున్నారు. ఈ రెండు సినిమాల తర్వాతే అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్ సినిమా సెట్ అవుతుంది. 2019లో వచ్చిన 'బిగిల్' సినిమా తర్వాత అట్లీ ఏ సౌత్ సినిమాకూ దర్శకత్వం వహించలేదు. అల్లు అర్జున్ సినిమా ద్వారా అట్లీ దక్షిణ భారత చిత్ర పరిశ్రమకు తిరిగి రానున్నారు. కాగా ఈ చిత్రానికి యువ సంగీత స్వరకర్త సాయి అభయంకర సంగీతం సమకూరుస్తారని టాక్ వినిపిస్తుంది. అతను మరెవరో కాదు ప్రముఖ గాయకుడు టిప్పు కుమారుడు.



# గ్లామర్‌తో చంపేస్తున్న వెంకటేష్ గర్ల్ ఫ్రెండ్..

హీరోయిన్ మీనాక్షి చౌదరి ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా పర్వాలేదనిపించినా అమ్మడు నటనకు మాత్రం మంచి మార్కులే పడ్డాయని చెప్పవచ్చు. దీంతో తర్వాత రవితేజ ఖిలాడి సినిమాలో ఆఫర్ రావడంతో ఒకే చెప్పేసిన ఈ బ్యూటీ, ఈ మూవీలో తన నటన, గ్లామర్‌తో తెలుగు అభిమానులను ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. తర్వాత హిట్ ది సెకండ్, గుంటూరు కారం, లక్కీ భాస్కర్, మట్కా, మెకానిక్ రాకీ , సంక్రాంతికి వస్తున్నాం వంటి సినిమాల్లో నించి మెప్పించింది. ముఖ్యంగా లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం వంటీ సినిమాలతో వరసగా బ్లాక్ బస్టర్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంది ఈ ముద్దుగుమ్మ. విక్టరీ వెంకటేష్, అనిల్ రావుపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సక్రాంతికి వస్తున్నాం సినిమాలో వెంకటేష్ గర్ల్ ఫ్రెండ్‌గా తన నటనతో వావ్ అనిపించుకుంది. ఈ సినిమాలో ఈ అమ్మడుకు మంచి మార్కులే పడ్డాయి. దీంతో మీనాక్షి చౌదరికీ వరసగా ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ అమ్మడు చేతులో అరడజన్ సినిమాలు ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే సక్సెస్ జోష్‌లో ఉన్న ఈ ముద్దుగుమ్మ వరస ఫొటోషూట్‌తో కుర్రకారును మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ ఆరెంజ్ కలర్ డ్రెస్‌లో తన గ్లామర్‌తో అభిమానులను ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



# కాజల్‌కు తప్పని కష్టాలు..

కాజల్ అగర్వాల్‌పై కష్టాలన్నీ కలిసి ఒకేసారి అటాక్ చేస్తున్నాయి. ఎప్పుడూ బిజీగా ఉన్నట్లే కనిపిస్తుంది కానీ చేతిలో ఒక్క సినిమా కూడా ఉండదు. కమిటైన సినిమాల్లోంచి కూడా ఈమెను తప్పిస్తున్నారు. రిలీజైన సినిమాల్లో కాజల్ కనిపించట్లేదు. గత మూడేళ్లుగా ఇదే సిచ్యువేషన్‌లో ఉన్నారు ఈ సీనియర్ బ్యూటీ. ఆచార్య నుంచే కాజల్ బ్యాడ్‌లక్ మొదలైంది. అందులో కథకు కాజల్ క్యారెక్టర్ అక్కర్లేదని.. షూటింగ్ చేసాక తప్పించారు కొరటాల శివ. ఆ తర్వాత నాగార్జున ఘోస్ట్ సినిమాలోనూ హీరోయిన్‌గా తీసుకుని.. తర్వాత తప్పించారు. ఇక భగవంత్ కేసరిలో ఉన్నా.. కాజల్ పాత్రకు పెద్దగా వెయిటేజ్ ఉండదు. అంతా బాలయ్య, శ్రీలీలే చూసుకున్నారు. ఇండియన్ 2తో అయినా జాతకం మారుతుందేమో అనుకుంటే.. అందులో అసలు కాజల్ కనిపించనే లేదు. పార్ట్ 3లోకి పార్సల్ చేసారు శంకర్. కానీ పార్ట్ 2 ఫలితం చూసాక ఇండియన్ 3 వచ్చేది అనుమానమే. దాంతో అక్కడ కూడా కాజల్‌కు కష్టాలు తప్పలేదు. ప్రస్తుతం కన్నప్పలో పార్వతిగా నటిస్తున్నారు కాజల్. మొత్తంగా సీనియర్ హీరోలంతా కలిసి కాజల్‌కు షాకిచ్చారు.



# దేవుడు ఆమెకు అన్నీ ఇచ్చాడు..

ప్రియాంక చోప్రా.. ఈ అమ్మడు ఎప్పుడూ వార్తల్లో ఉంటుంది. బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు వెళ్ళింది ఈ అమ్మడు. ప్రియాంక నటించిన 'సిటాడెల్' సినిమా రీసెంట్ గా విడుదలైంది. హీరోలతో సమానంగా రెమ్యునరేషన్ అందుకుంటూ దూసుకుపోతుంది ఈ చిన్నది. ప్రస్తుతం ప్రియాంక సూపర్ స్టార్ మహేష్ బాబు, రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా కోసం రెడీ అవుతుంది. అమెరికాలో సెటిల్ అయిన ప్రియాంక ఇటీవలే ఇండియాకు వచ్చింది. గతంలో ప్రియాంక చోప్రా బాలీవుడ్ లో సినిమాలు చేయడం ఆపేస్తాను అంటూ ప్రకటించింది. గతంలో బాలీవుడ్ ఇండస్ట్రీలో రాజకీయాలను ప్రియాంక చోప్రా ఆమధ్య బయటపెట్టింది. బాలీవుడ్ రాజకీయాలతో తాను విసుగు చెందానని, ఆఫర్స్ రావడం కష్టమని ప్రియాంక చెప్పింది. ప్రియాంక చోప్రా బాలీవుడ్‌ను విడిచిపెట్టడానికి ఇదే కారణం అని సి హెప్పింది. ప్రియాంక చోప్రా ఈ విషయాన్ని వెల్లడించిన తర్వాత, షెర్లిన్ చోప్రా ప్రియాంకను విమర్శించింది. ప్రియాంక చోప్రాకు బాలీవుడ్‌లో ఆఫర్స్ రావడం లేదని చేసిన కామెంట్స్ షెర్లిన్ చోప్రా మాట్లాడుతూ.. 'ఆమెకు ఆఫర్స్ రావడం లేదని నేను అనుకోను. ప్రియాంక షారుఖ్ ఖాన్, కరణ్ జోహార్, అక్షయ్ కుమార్ వంటి అనేక మంది పెద్ద నటులతో కలిసి పనిచేసింది. అతనికి ఒకరు కాదు, చాలా మంది నిర్మాతలు, దర్శకులు చాలా అవకాశాలు ఇచ్చారు. ప్రియాంక తన కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లడానికి ఈ అవకాశాలన్నింటినీ ఉపయోగించుకుంది, కాబట్టి ఆమె ఈ విషయాలకు బాలీవుడ్‌కు కృతజ్ఞతలు చెప్పాలి' అని షెర్లిన్ అన్నారు. షెర్లిన్ చోప్రా అక్కడితో ఆగలేదు. 'దేవుడు ఆమెకు అన్నీ ఇచ్చాడు, ఆమె అసంతృప్తి చెందడానికి ఎటువంటి కారణం లేదు.' ఇప్పుడు బాలీవుడ్ ఆమెకు పని ఇవ్వలేదని చెప్పడం తప్పు. ప్రియాంక చాలా మంది పెద్ద నటులతో కలిసి పనిచేసింది అలాగే చాలా గొప్ప చిత్రాలను చేసింది. నేను అలా చెబితే, ఈ విషయాలు నాకు వర్తిస్తాయి. "ప్రజలు నా మాటలను నమ్మవచ్చు, కానీ ప్రియాంక ఇప్పుడు ఇవన్నీ చెప్పడం సరైనది కాదు" అని షెర్లిన్ అన్నారు. మహేష్ బాబు నటిస్తున్న కొత్త చిత్రానికి రాజమౌళి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాపై చాలా అంచనాలు ఉన్నాయి. చాలా సంవత్సరాల తర్వాత ప్రియాంక ఈ సినిమా కోసం ఇండియాకు తిరిగి వచ్చింది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుంది. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com